క్లుప్తంగా

సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి


వినతి పత్రం అందిస్తున్న సిబ్బంది

సదుం: స్థానిక పీహెచ్‌సీ పరిధి సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. సీహెచ్‌ఓలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని, వేతనాలు పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో ఉన్న అసౌకర్యాలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

వేరుశనగలో అధిక దిగుబడి సాధించాలి


రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ సిబ్బంది

రొంపిచెర్ల: వేరుశనగ పంట సాగులో రైతులు అధిక దిగుబడి సాధించాలని మండల వ్యవసాయాధికారి సుధారాణి అన్నారు. ఆమె వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా బోడిపాటి వారిపల్లెలో వేరుశనగ విత్తనాల విత్తులో రైతులకు అవగాహన కల్పించారు. ఏఈఓ ఖాదర్‌వల్లి, రైతు భరోసా కేంద్రం ఇన్‌చార్జి వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

కోనేటిరాయుడికి రూ.లక్ష విరాళం


చెక్కును ఆలయ అధికారులకు అందిస్తున్న దాత

గంగవరం: మండలంలో టీటీడీ అనుబంధ కీలపట్ల కోనేటిరాయస్వామి ఆలయానికి రూ.లక్ష విరాళంగా అందింది. దాతలు పుంగనూరుకు చెందిన నవ్య ఏజెన్సీస్ యజమాని పురుషోత్తం రెడ్డి కోనేటిరాయస్వామి ఆలయానికి నగదును గురువారం విరాళంగా అందజేశారు. స్పెషల్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఆలయ పర్యవేక్షకులు గజేంద్ర కలిసి దాత అందించిన విరాళ చెక్కును స్వీకరించారు. ఈ నగదును ఆలయంలో శ్రవణా నక్షత్రం రోజున జరిగే స్వామివారి కల్యాణోత్సవానికి వినియోగించాలని దాతలు కోరారు.

అనాథలకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న సిద్దిక్, షరీఫ్

పుంగనూరు: పట్టణంలోని అనాథాశ్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి సిద్దిక్ ఆధ్వర్యంలో అనాథలకు దుస్తులు పంపిణీ చేశారు. గురువారం మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, వైఎస్సార్‌సీపీ సీమ జిల్లాల మైనార్టీసెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ముతో కలిసి పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు అమ్ముకుట్టి, ఆయాజ్ పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు


గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎంపీపీ ఈశ్వరయ్య

సోమల: మండలంలోని 36 మంది డప్పు కళాకారులకు గురువారం ఎంపీడీఓ కార్యాలయ సముదాయం వద్ద ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు చేతుల మీదుగా గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్‌బాషా, సర్పంచులు మసూద్, వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నేతలు చక్రపాణి, రమణ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న సుబ్రమణ్యం

బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లె మండల ఎంఈఓ–2గా కేవీబీపురంలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న సుబ్రమణ్యం గురువారం బాధ్యతలను స్వీకరించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ–1 సాయిలీల, ఉపాధ్యాయులు సుబ్రమణ్యంను ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష


పలమనేరు: సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర


కుప్పం: ధ్రువీకరణ పత్రాల పంపిణీ చేస్తున్న చైర్మన్ సుధీర్

కుప్పంరూరల్: జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ కోరారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు లక్ష్మీపురంలో జగనన్న సురక్ష కార్యక్రమం కౌన్సిలర్ మంజులమ్మ ఆధ్వర్యంలో చేపట్టారు. సుధీర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అంజేస్తారన్నారు. ప్రజలు సచివాలయాలకు వెళ్లాల్సిన పనిలేదన్నారు. వలంటీర్లు జగనన్న సురక్షపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం నేతాజీ రోడ్డులో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణంపై అధికారులతో చర్చించారు. కమిషనర్ నరసింహప్రసాద్,నేతలు సోము, మణి పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): మతుకువారిపల్లె సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన వారికి అక్కడికక్కడే అవసరమైన ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ మురళీధర్, ముర్వత్ బాషా, నాథమునిరెడ్డి, ఎంపీటీసీ ఉషారాణి, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, నేతలు చంద్రశేఖరరెడ్డి, గోవిందరెడ్డి, శివ, రమణ, కోదండ, రాజమూర్తి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

పెద్దపంజాణి: అప్పినపల్లి సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు 195 ధ్రువీకరణపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సుష్మకీర్తి సూచించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి, మండల ప్రత్యేక అధికారి రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్, తహసీల్దార్ లోకేశ్వరరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హరినాథ్, సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ చంద్రారెడ్డి, నేతలు ధనంజయ, రాజారెడ్డి పాల్గొన్నారు.

పుంగనూరు: జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. గురువారం చంద్రమాకులపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ నారాయణ, వైఎస్సార్‌సీపీ నేతలు చంద్రారెడ్డి యాదవ్, నాగరాజారెడ్డి, బాబ్‌జాన్, చంద్రారెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సే కోసమే జగనన్న సురక్ష

గుడుపల్లె: గుడుపల్లె, చీకటిపల్లెలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అవసరమైన వారికి అక్కడికక్కడే ధ్రువీకరణపత్రాలు అందజేశారు. మండల జేసీఎస్ కన్వీనర్ రామక్రిష్ణ, జెడ్పీటీసీ సభ్యులు క్రిష్ణమూర్తి, తహసీల్దార్ గుర్రప్ప, ఈఓపీఆర్డీ శంకర్, సర్పంచ్ చెన్నరాయన్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో శ్రీరామరక్ష

పలమనేరు: జగనన్న సురక్ష కార్యక్రమం జనానికి శ్రీరామరక్షలా మారిందని పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర పేర్కొన్నారు. పట్టణంలోని రంగాపురం సచివాలయ పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అందిన అర్జీలకు సంబంధించి 194మందికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొలమాసనపల్లి పంచాయతీ కల్లాడు సచివాలయ పరిధిలోనూ జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. అవసరమైన వారికి ధ్రువీకరణపత్రాలు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ విద్యాసాగర్, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు రాజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు నయాజ్, కోదండరామయ్య, సర్పంచ్ గోవిందుస్వామి, నేత మనోజ్ పాల్గొన్నారు.


మతుకువారిపల్లెలో సర్టిఫికెట్లను అందజేస్తున్న నేతలు, అధికారులు


అప్పినపల్లిలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న నేతలు


చంద్రమాకులపల్లెలో ధ్రువీకరణపత్రాలు పంపిణీ చేస్తున్న భాస్కర్‌రెడ్డి, అమరనాథరెడ్డి


గుడుపల్లె: ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు


కల్లాడులో సర్టిఫికెట్లు ఇస్తున్న బాలాజీనాయుడు

ప్రజల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం


లబ్ధిదారులకు బుక్‌లెట్లను అందిస్తున్న ఎమ్మెల్సీ భరత్

– ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: రాష్ట్రంలో ప్రజల సంతోషమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్సీ భరత్ చెప్పారు. గురువారం కొలమడుగు పంచాయతీలోని రెడ్లపల్లి, చిల్లిమానిపల్లి, జీడిమానిపల్లి, కదిరిముత్తనపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. భరత్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. స్థానికులు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేదలు ఆర్థికంగా ఎదగడం సామాజికంగా అభివృద్ధి చెందడం ఇష్టంలేని టీడీపీ, ఎల్లో మీడియా ప్రభుత్వం చేసే ప్రతి మంచి పనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలతో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి లబ్ధిపొందినా చిన్న సమస్యలను ఎత్తి చూపుతూ మసిపూసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రం శ్రీలంక అవుతుందని విమర్శించిన నోళ్లతోనే ఇప్పుడు ఓట్ల కోసం అంతకు మించిన పథకాలు ఇస్తామని హామీలు గుప్పిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతానికి పైగా అమలు చేసిన ఘనత జగనన్నదే అని చెప్పారు. విజ్ఞులైన ప్రజలు అన్నీ గమనిస్తూ తమకు మంచి చేసిన జగనన్నను మళ్లీ ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గత 35 ఏళ్లుగా కుప్పం ప్రజల ఓట్లతో గెలుస్తూ మంత్రి, పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి, విపక్షనేత పదవులు అనుభవించిన చంద్రబాబు కుప్పంలో కనీసం ఎమ్మెల్యే ఆఫీసు కూడా పెట్టలేదన్నారు. కానీ ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి పార్టీకి కుప్పం ప్రజలు బ్రహ్మరథం పట్టడాన్ని గమనించి ఇక్కడ ఇల్లు కట్టుకుంటానని, అనుమతులు ఇవ్వలేదని కొత్త నాటకాలు మొదలు పెట్టారని చెప్పారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, వక్కలిగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సుకుమార్, సర్పంచ్ మంజునాథ్, ఎంపీటీసీ దేవేంద్రప్ప, నేతలు మునిరత్నంగౌడు, శ్రీరాములు, అశ్వత్‌బాబు, నారాయణప్ప, సాగర్, పద్మనాభయ్య, రామచంద్ర, మురుగేష్ పాల్గొన్నారు.

డబ్బుకంటే చదువే ముఖ్యం

పలమనేరు: డబ్బుకంటే చదువే ముఖ్యమని భావించిన మన ముఖ్యమంత్రి విద్య కోసం అధిక ప్రాధాన్యతనిస్తున్నారని పలమనేరు ఎంపీపీ రోజా, మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర పేర్కొన్నారు. పలమనేరు మున్సిపాలిటీలోని ఎంపీయూపీ స్కూల్, మండలంలోని పెంగరగుంట పాఠశాలల్లో గురువారం జరిగిన అమ్మఒడి కార్యక్రమాలకు వీరు హాజరయ్యారు. ఎంఈఓ లీలారాణి, మండల కన్వీనర్ బాలాజీనాయుడు, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ వస్రాయప్ప, రాజారెడ్డి, కౌన్సిలర్ షర్మిల పాల్గొన్నారు.


పాఠశాల పిల్లలతో ప్రజాప్రతినిధులు, అధికారులు

నాలుగు ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు

పుంగనూరు: పట్టణంలోని కొత్తపేట, తాటిమాకుల పాళ్యెం, ప్రభుత్వాస్పత్రి, ఏటిగడ్డపాళ్యెం ప్రాంతాల్లో రూ.20 లక్షలతో నిర్మించనున్న ఆర్వో ప్లాంట్లకు స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా పరిశీలించారు. గురువారం జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ముతో కలిసి స్థలాలను పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి వార్డు పర్యటనలో ప్రజలు కోరిన మేరకు పట్టణంలో నాలుగు ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌన్సిలర్ కొండవీటి నటరాజ, కొండవీటి నరేష్, ఏఈ శివశంకర్‌నాయుడు పాల్గొన్నారు.


ఆర్వో ప్లాంట్ స్థలాన్ని పరిశీలిస్తున్న చైర్మన్

నేడు జగనన్న సురక్ష

చౌడేపల్లె: మండలంలోని చౌడేపల్లె సచివాలయం–2 వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రామమూర్తి తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు హాజరుకావాలని కోరారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చునన్నారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

కుప్పంరూరల్: మండల పరిధిలోని వసనాడు, చెక్కునత్తం, గుడ్లనాయనపల్లి, గుడుపల్లె సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రెస్కో ఏడీ ప్రభాకర్ తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సబ్‌స్టేషన్లలో మరమ్మతులు చేపడుతున్న కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆదర్శ ఉద్యోగులకు అభినందన


ఆదర్శ ఉద్యోగులను అభినందిస్తున్న డీఎం టీకే స్వామి

పలమనేరు: పలమనేరు ఆర్టీసీ డిపో పరిధిలో జూన్ మాసానికి సంబంధించి అత్యధిక ఈపీకే సాధించిన డ్రైవర్ దేవేంద్రయ్య, కండక్టర్ హేమలతను డీఎం టీకే స్వామి అభినందించి వారికి నగదు బహుమతులను గురువారం అందించారు. ఆర్టీసీ సిబ్బందితో పాటు పలువురు కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులు సమాజంలో భాగమే

పలమనేరు: పెంపుడు జంతువులు సమాజంలో భాగమేనని పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.విజయశేఖరం తెలిపారు. స్థానిక కళాశాలలో గురువారం ప్రపంచ జూనోసస్‌డేను జంతుశాస్త్రం, పశుపోషణ విభాగాలు సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమం ప్రిన్సిపల్ ఎం వెంకటేశులు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీదేవి, జయశంకర్, రవీంద్రారెడ్డి, రజని, మౌనిక పాల్గొన్నారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీ బాటలో పయనిద్దాం

పలమనేరు: హిందూ జాతీయవాది శ్యాంప్రసాద్ ముఖర్జీ బాటలో నేటి యువత పయనించాలని స్థానిక బీజేపీ నేత తాతయ్యానాయుడు పేర్కొన్నారు. బీజేపీ కార్యాలయంలో ఆయన జయంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళుర్పించారు. పట్టణంలోని హిందూ శ్మశాన వాటికలో మహాఘని మొక్కలను నాటారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి


మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డితో నేతలు

సదుం: స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, నాయకులు దృష్టిపెట్టాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. ఎర్రాతివారిపల్లెలో ఉన్న ఆయన్ను పలువురు కలిసి సమస్యలు పరిష్కరించాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. మిగిలిన వాటిని తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది కృషిచేయాలని మంత్రి సూచించారు. సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీలు ఎల్లప్ప, సురేంద్రనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, సర్పంచ్‌లు హనుమంతరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, నారాయణరెడ్డి, వెంకటరమణ, నేతలు సయ్యద్‌బాషా, మనోహర్‌రెడ్డి, ధనశేఖర్‌రెడ్డి, ప్రకాష్ రెడ్డి, పుత్రరాజు, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

కుప్పం: మండల పరిధిలోని గుడ్లనాయనపల్లికి చెందినా శివ (50) అనారోగ్యంతో మృతిచెందాడు. శివ మృతితో భార్య కమల, కుమారులను ఆదుకోవాలని సీఎం సహాయ నిధి నుంచి రూ.4 లక్షల నిధులు మంజూరైంది. నగదును చెక్ రూపంలో శివ కుటుంబ సభ్యులకు రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్ అందజేశారు. నేతలు ఉదయ్ కుమార్, మణి పాల్గొన్నారు.


చెక్‌ను అందజేస్తున్న సెంథిల్ కుమార్

ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడులు

గుడుపల్లె: ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు వస్తాయని క్లస్టర్ ఇన్‌చార్జీలు మునిక్రిష్ణ, శ్రీదేవి రైతులకు సూచించారు. గురువారం పెద్దబదినవాడ, సోడిగానిపల్లె గ్రామాలలో గ్రామ సమైఖ్యల ద్వారా రైతులకు విత్తనాలను అందించారు. ఖరీఫ్ సీజన్ రావడంతో ముందస్తు పంటలు వేసుకునేందుకు 20 రకాల విత్తనాలను కొనుగోలు చేసి రైతులకు అందించారు. సీఆర్పీలు క్రిష్ణప్ప, వేల్ మురుగన్ పాల్గొన్నారు.


విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

–పోలీసుల జోక్యంతో సర్దుబాటు

కుప్పంరూరల్: కుప్పం మండలం, మల్లానూరు గ్రామంలో వినాయకస్వామి దేవాలయం భూముల్లో ఆక్రమణల తొలగింపులో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన సంఘటన గురువారం జరిగింది. మల్లానూరు గ్రామంలో వినాయక దేవాలయం చుట్టుపక్కల నిర్మించిన దుకాణాలపై కోర్టులో కేసు నడుస్తోంది. దుకాణదారులు, ఆలయ ధర్మకర్తల మండలి మధ్య కోర్టు కేసు నడుస్తోంది. ధర్మకర్తల మండలి ఆలయానికి చెందినదిగా, కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తమదిగా కోర్టుకు ఎక్కారు. ఈ నేపథ్యంలో ఇటీవల ధర్మకర్తల మండలికి తీర్పు అనుకూలంగా వచ్చింది. దేవదాయశాఖ అధికారులు గత శనివారం రోజే దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు. దుకాణాలను తొలగించి దేవాలయానికి సంబంధించిన నిర్మాణాలను చేపడుతున్నట్లు చెప్పారు. గురువారం రోజు కొంతమంది సహకరించకపోవడంతో అధికారులు జేసీబీ సాయంతో ఆక్రమణల తొలగింపునకు ఉపక్రమించారు. దుకాణదారులు కొంతమంది తగిన సమయం ఇవ్వలేదని, అధికారులపై వాదనలకు దిగారు. విషయం తెలుసుకున్న సీఐ శ్రీధర్, ఎస్ఐ శివకుమార్ ఇరువురికి సర్దిచెప్పారు. దీంతో ఆక్రమణల తొలగింపు తాత్కాలికంగా ఆగింది. మరో రెండు రోజుల్లో ఆక్రమణల తొలగింపు చేపడుతున్నట్లు దేవదాయశాఖ అధికారులు పేర్కొన్నారు.


ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది

ఆరోగ్య గణాంకాలపై నిర్లక్ష్యం వద్దు

పలమనేరు: పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని అన్ని పీహెచ్‌సీల పరిధిలో ఏఎన్ఎంలు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్లు ఆరోగ్య గణాంకాలను పటిష్టంగా నమోదు చేయాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య గణాంకాధికారి జార్జ్ హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన గురువారం వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. సచివాలయాల పరిధిలో జరిగే హెల్త్ ఇండికేటర్స్ ఆయా పోర్టల్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ గుణశేఖర్, మండల ఆరోగ్యవిస్తరణ అధికారి జయశంకర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జార్జ్

శ్మశాన ఆక్రమణల గుర్తింపు

శాంతిపురం: ఆక్రమణలకు గురైన 121 పెద్దూరు శ్మశానాన్ని రెవెన్యూ అధికారులు గురువారం సర్వే చేసి ఆక్రమణలను గుర్తించారు. శ్మశానం ఆక్రమణలపై గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు రావడంతో సర్పంచ్ వెంకట్రామరెడ్డి సమక్షంలో మండల సర్వేయర్ సద్దాం సర్వే నిర్వహించారు. మొత్తం 2.60 ఎకరాల శ్మశాన భూమిలో ఎకరం వరకూ ఆక్రమణకు గురైనట్టు తేల్చారు. ఆయా ఆక్రమణల తొలగింపునకు రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సర్వే పనుల్లో స్థానిక వీఆర్వో షఫీ, గ్రామ సర్వేయర్ సునీల్ పాల్గొన్నారు.


సర్వే చేస్తున్న అధికారులు

కమనీయం..కల్యాణం


కోనేటిరాయుని కల్యాణోత్సవం


గ్రామోత్సవంలో విహరిస్తున్న శ్రీవారు

గంగవరం: కీలపట్ల కోనేటిరాయస్వామి ఆలయంలో గురువారం శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత కోనేటిరాయస్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక కల్యాణ వేదికపై కొలువుదీర్చారు. వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం కంకణ ధారణ, యజ్ఞోపవీతనం, మాంగళ్య పూజ వంటి కతువులను చేపట్టి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కోనేటిరాయ స్వామి వారిపై తలంబ్రాలు కురిపించి మహామంగళ హారతులను సమర్పించారు. భక్తులు సంప్రదాయ దుస్తులతో కల్యాణోత్సవంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో వీక్షించారు. తరువాత శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీవారు పుర వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర, ఆలయ ప్రధానార్చకులు దేవరాజాచార్యులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల ఫలితాలు విడుదల

పలమనేరు: పలమనేరు తెలుగు సాహిత్య, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీ ఫలితాలను ఆ సమితి అధ్యక్షుడు తులసీనాథంనాయుడు గురువారం విడుదల చేశారు. పోటీలకు మొత్తం 170మంది పోటీపడగా వీరిలో 20మందిని ఎంపిక చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈనెల 9న జరిగే వార్షికోత్సవంలో విజేతలకు బహుమతులను ప్రదానం చేయనున్నట్టు తెలిపారు.